ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమం ప్రచారం : గోపు

మచిలీపట్నం, సెప్టెంబరు 8 (ఆంధ్రప్రభ) : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు బందరు మండలంలోని కొత్తపూడి, పాట్లపాలెం, పోతేపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 17, 18, 27వ బూత్‌ల పరిధిలో జరిగిన ఈ ప్రచారంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సోమశేఖర్, కాటం మధు, కాగిత సుబ్రహ్మణ్యం, కాగిత శేషు శివాజీ, కమ్మిల మధు, పామర్తి చిన్ని, కాగిత శ్రీరామ్, శేఖర్, కొక్కు అంజనేయులు, పామర్తి వీరబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం

మొవ్వ, సెప్టెంబర్ 8 (ఆంధ్రప్రభ) : కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 45 రోజుల డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలం అయ్యంకి శివారు కారకంపాడు గ్రామంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గారి బావ మల్లవరపు జయపాల్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వ విజయాలను మరియు 2 సంవత్సరాలలో పామర్రు నియోజకవర్గంలో జరిగిన ప్రగతి నివేదికను కరపత్రాల ద్వారా ఇంటింటికీ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, క్లస్టర్ హెడ్, యూనిట్ హెడ్, బూత్ కన్వీనర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు

- స్టాక్‌లో తేడాలుంటే కఠిన చర్యలు
- పెడన తహసీల్దార్ వహీదా రహిమాన్ హెచ్చరిక

పెడన, సెప్టెంబర్ 8 (ఆంధ్రప్రభ) : ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా కార్డుదారులకు నిత్యావసర సరుకులను సక్రమంగా అందించడంలో రేషన్ డీలర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవ ని పెడన తహసీల్దార్ వహీదా రహమాన్ హెచ్చరించారు. పెడన పట్టణంలోని పలు రేషన్ షాపులను ఆమె మంగళవారం ప్రాసనిక పీడీఎస్ డీటీ ఎం.డి. షాకిరుల్లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపుల్లో సరుకు ల నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, కార్డుదారులకు అందుతున్న సరుకుల వివరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రేషన్ షాపు లను నిర్వహించాలని డీలర్లకు సూ చించారు. ప్రతి రేషన్ డీలర్ కార్డు దారులతో ఆప్యాయంగా, మర్యాద గా వ్యవహరించాలని తహసీల్దార్ సూచించారు.అర్హులైన కార్డుదారు లకు ప్రభుత్వం నిర్దేశించిన నిత్యావ సర సరుకులను నిర్ణీత సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం నిర్దేశించిన సమ యాల్లో తప్పనిసరిగా తెరిచి ఉంచాలని స్పష్టం చేశారు. షాపుల్లోని వాస్తవ స్టాక్ కు, రికార్డుల్లో నమోదైన స్టాక్‌కు తేడా ఉన్నట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై కఠి న చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కా ర్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండా చూడాలని డీలర్లకు సూచించారు.

స్టాక్ పరిశీలిస్తున్న తహసిల్దార్ వహీదా రెహమ్మాన్ పక్కన డిటీ షాకీరుల్ల

లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా ఉండాలి

ఉయ్యూరు టౌన్, సెప్టెంబర్ 08 (ఆంధ్రప్రభ): పట్టణంలోని లాడ్జ్ యజమానులు, నిర్వాహకులతో ఉయ్యూరు టౌన్ పోలీసులు సమావేశం నిర్వహించారు. లాడ్జ్‌లో బస చేసే ప్రతి వ్యక్తి వివరాలను నమోదు చేసి, ఆధార్ లేదా ఇతర గుర్తింపు పత్రాలను పరిశీలించిన తర్వాతే గదులు కేటాయించాలని సూచించారు అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు లాడ్జ్‌లను వేదికగా మార్చితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. నీనీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని సూచించారు నిబంధనలు ఉల్లంఘిస్తే లాడ్జ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తప్పవని ఉయ్యూరు టౌన్ సీఐ టీవీవీ రామారావు స్పష్టం చేశారు.

గర్భిణులకు మూడు వ్యాధులపై అవగాహన

మచిలీపట్నం, సెప్టెంబర్ 8 (ఆంధ్రప్రభ) : గర్భిణులకు హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్ బి వ్యాధులపై మచిలీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గర్భిణికి ఈ వ్యాధులు ఉన్న విషయాన్ని సకాలంలో గుర్తించకపోతే తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే ప్రమాదం ఉంటుందని వైద్య నిబ్బంది ప్రజలకు వివరిస్తున్నారు.గర్భధారణ సమయంలో నిర్దిష్ట సమయాల్లో పరీక్షలు చేయించుకోవడం, వ్యాధి నిర్ధారణ అయితే వైద్యుల సూచన మేరకు సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా బిడ్డకు వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచిస్తున్నారు. ఆసుపత్రి స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు వైద్య, ఆరోగ్య నిబ్బంది ఈ అంశంపై గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నారు. తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్ర తి గర్బిణీ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చే యించుకోవాలని సూచిస్తున్నారు. వ్యాధుల ను ముందుగానే గుర్తి ంచి తగిన చికిత్స అం దించడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వడం సాధ్యమవుతుందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి

గుడ్లవల్లేరు, సెప్టెంబర్ 8 (ఆంధ్రప్రభ) : అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా నిబ్బంది బాధ్యతతో పని చేయాలని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఫించన్ల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానించటంతో దరఖాస్తుదారులకు సచివాలయాలకు తరలివచ్చారు. సచి వాలయాల్లో ఫించన్ల దరఖాస్తులు స్వీ కరించనున్నారనే విషయం తెలుసుకు న్న ప్రజలు సంబంధిత పత్రాలతో సచి వాలయాలకు వెళ్లారు. ఫించన్ దరఖా స్తు పత్రం పూర్తిచేసి సచివాలయాల్లో అర్జీలు సమర్పించారు. సంబంధిత భూవీకరణపత్రాలు లేనివారు మీసేవ, సచివాలయాల ద్వారా సదరు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. మండలంలోని గుడ్లవల్లేరు, వివిధ గ్రామ సచివాలయాలను ఇమ్రాన్ సంద ర్శించి పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను పరిశీలిం చారు. ఎంపీడీవో ఇమ్రాన్ మాట్లా డుతూ సచివాలయా ల్లో పనిచే స్తున్న సంక్షేమ, వి ద్యా సహాయకులకు పలు సూచ నలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్ర కారం పెన్షన్ పొందేందుకు అర్హత కలిగి న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారు ఎవరూ దరఖాస్తు చేసు కోకుండా మిగిలిపోకుం డా గ్రామాల్లో ప్రజలకు అవగాహన క ల్పించాలని తెలి పారు.కార్యాలయానికి దరఖాస్తులను స్వీకరించాలని, అవసర మైన వివరాలు , పత్రాలను పరిశీలించి న అనంతరం అర్హత ఉన్న దరఖాస్తుల ను వెంటనే ఆన్‌లై న్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులను అనవసరంగా తిప్పకుండా, వారికి సరైన సమాచారం అందిస్తూ సేవలు అందించాలని తెలిపా రు.అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా నిబ్బంది బాధ్యతతో పనిచేయాలని, పె న్షన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ఆన్ లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఇమ్రాన్ నిబ్బందిని ఆదేశించారు.

సిబ్బందికి వివరిస్తున్న ఎంపీడీవో ఇమ్రాన్

Form No.14. [See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India), #. 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020.

DEMAND NOTICE

(Notice Under Sections 25 to 28 of The Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income-Tax Act, 1961)

RC/695/2024 **17.04.2025**

UCO Bank, Hanuman Junction Branch, Krishna District.
Versus
Radhika Multi End Silk Reeling Unit & Others

To
(CD-1) **Radhika Multi End Silk Reeling Unit**, Represented by its Partners (1) Mr Jasti Kishore S/o Jasti Murahari Rao, Managing Partner (2) Jasti Radhika D/o Jasti Murahari Rao, Partner, D.No.2/42/3, Cocoon Market Complex, Near MRO Office, Bapulapadu Village and Mandal, Krishna District-521105.
(CD-2) **Mr. Jasti Kishore** S/o Jasti Murahari Rao, D.No. 2/42/3, Cocoon Market Complex, Near MRO Office, Bapulapadu Village and Mandal, Krishna District - 521105.
(CD-3) **Jasti Radhika** D/o Jasti Murahari Rao, D.No.2/42/3, Cocoon Market Complex, Near MRO Office, Bapulapadu Village and Mandal, Krishna District - 521105.
(CD-4) **Mrs. Jasti Swarna Kumari** W/o J. Murahari Rao, D.No. 1-104, Silk Reeling Company, Bapulapadu Village and Mandal, Krishna District - 521105.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/414/2021 an amount of **Rs.48,20,768/-** (Rupees Forty Eight Lakhs Twenty Thousand Seven Hundred Sixty Eight only) along with pendentellite and future interest @ 11.85% compounded monthly from the date application i.e 08.04.2021 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully / Limited)
2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **22.09.2026 at 10.30 a.m** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6 . Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 17th April, 2025)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

ఇండియన్ బ్యాంక్ Indian Bank అలహాబాద్ ALLAHABAD

ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి
లక్ష్మీటాకీస్ సెంటర్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా. ఎస్-521165. ఫోన్: 8977708047

APPENDIX-IV-A [See provision to rule 6(2) & 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: శ్రీ మొహమ్మద్ ఆరిఫ్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు), తండ్రి: మొహమ్మద్ కరీముల్లా, ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు, లక్ష్మీ రెసిడెన్సీ, ఉయ్యూరు, కృష్ణా-521165. 2) మొహమ్మద్ నల్మాబేగం (సహ-ఋణగ్రహీత), భర్త: శ్రీ మొహమ్మద్ ఆరిఫ్, ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు, లక్ష్మీ రెసిడెన్సీ, ఉయ్యూరు, కృష్ణా-521165ల వేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచికి తనఖా/ ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము **ది.05.09.2026 తేదీనాటికి రూ.21,50,013/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై వేల పదమూడు రూపాయలు) ను మరియు 06.09.2026 తేదీనుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ।। వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) ఉయ్యూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతిక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని **ది.25.09.2026 తేదీన** ''ఎక్కడ ఉన్నది అలాగే'' ''అక్కడ ఏమి ఉన్నదో అది'' మరియు ''ఉన్నది ఉన్నట్లుగా'' పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని **1) శ్రీ మొహమ్మద్ ఆరిఫ్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు), 2) మొహమ్మద్ నల్మాబేగం (సహ-ఋణగ్రహీత) కు** మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. **ఇ-వేలం విధానం ద్వారా విక్రయించదానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:**

తనఖాపుంచిన ఆస్తి యొక్క పూర్తి వివరములు

కృష్ణా జిల్లా, ఉయ్యూరు, ఉయ్యూరు గ్రామము, ఉయ్యూరు నగర పంచాయితీ, ఆర్.యస్.నం.165/1 నందు 1269 చ।గ।। లేదా 1060.88 చ।మీ।। విస్తీర్ణములుగల రెసిడెన్షియల్ స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22.66 చ।గ।। లేదా 18.95 చ।మీ।। విస్తీర్ణములుగల రెసిడెన్షియల్ స్థలము మరియు మొత్తం స్థలములో ''లక్ష్మీ రెసిడెన్సీ'' పేరు మరియు శైలిలో నిర్మించిన జిప్లస్ రూప్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, 5వ అంతస్తులో 850.00 చ।అ।। ఫ్లింత్ ఏరియా, 170 చ।అ।। కామన్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం.502 మరియు 30 చ।అ।। టూ వీలర్ పార్కింగ్ ఏరియా తో సహా మొత్తం కాంప్లెక్స్‌లోని అన్ని అనుషంగిక హక్కులు మరియు ఉమ్మడి హక్కులు, సదుపాయాలు, ఉమ్మడి సదుపాయాలతో సహా యావత్తు.

ఏ షెడ్యూలు: తూర్పు: బజారు, **దక్షిణం:** కోగంటి మల్లికార్జునరావు మరియు పిల్లి మాణిక్యాలరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **పడమర:** ఠాగర రాధాకృష్ణమూర్తి యొక్క ఆస్తి, **ఉత్తరం:** 12 అ।। వెడల్పుగల రోడ్డు మరియు ఠాగర మోహనరావు మరియు రాధాకృష్ణమూర్తి మరియు ఇతర ఆస్తులు.

బి షెడ్యూలు: తూర్పు: ఉమ్మడి మార్గము, **దక్షిణం:** లిఫ్ట్ మరియు శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** మార్గము. **CERSAI ID : 200017803024**

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవిలేవు
రిజర్వుధర (రూ.)	**రూ.18.50 లక్షలు**
బయానా మొత్తం	**రూ.1.85 లక్షలు**
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	**తేదీ: 25.09.2026, సమయం: ఉ।। 11.00 గం।। నుండి సా।। 05.00 గం।। వరకు**
ఆస్తి ఐడి నెం.	IDIB6580131776

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, **email ID: support.baanknet@psballiance.com** కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్**తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ధ్రాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన సహాయీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేదీ: 05.09.2026, ప్రదేశం: ఉయ్యూరు **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**